గౌరవనీయులైన శ్రీ జస్టిస్ రాజా ఎలాంగో

క్రిమినల్ అప్పీలునెంబరు.179/2016

<u>తీర్పు</u>

విద్యావంతులైన, ప్రత్యేక మేజిస్ట్రేట్, కోర్టు, నెం.1, కూకట్ పల్లి, మియాపూర్ జారీ చేసిన తేది.21-07-2015, న సి.సి.నెం.231/2015లో డాకెట్ ఉత్తర్వును వ్యతిరేకించుచూ ప్రస్తుత క్రిమినల్ అప్పీలు దాఖలైనది.

2. 1881, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్లు చట్టం, సెక్షన్ 138 క్రింద శిక్షార్హమైన నేరానికి, మొదటి ప్రతివాదిపై, ప్రస్తుత అప్పీలు దారుడు వేసిన ఫిర్యాదును సి.సి.నెం.231/2015గా స్వీకరించబడినది.తేదీ21-07-2015న అప్పీలు దారుని మరియు అతని న్యాయవాది గైర్హాజరీ కారణముగా, పిర్యాదును గైర్హాజరీ కారణంగా విచారణ కోర్టు కొట్టివేసినది. దాని వలననే వ్యధితులైనందున, ప్రస్తుత అప్పీలు దాఖలైనది.

3. వాదనలు వినిన తరువాత, రికార్డులోని సాక్ష్యము పరిశీలించబడినది.

4. కేసులోని వాస్తవములు మరియు పరిస్థితులను పరిగణించుచూ, మరియు అప్పీలుదారుని గైర్హాజరీ, బుద్ధిపూర్వకంగా గాని, లేని కావాలని చేసింది కానీ, కాదని నివేదించబడుట వలన, మరియు నేరము యొక్క స్వభావము దృష్ట్యా, అప్పీలుదారునికి కేసు విచారణను కొనసాగుటకు అవకాశం ఇవ్వవలేనను అభిప్రాయములో ఈ కోర్టున్నది.ఈ కారణము వలననే, సి.సి.నెంబరు.231/2015లో తేది.21-07-2015

నాటి డాకేట్ ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు ఇరుపార్టీలకు అవకాశం ఇచ్చి దానిని, చట్ట ప్రకారంగా పరిష్కరించవలెనని, విచారణ కోర్టు ఆదేశించబడినది.

5. ఆ ప్రకారంగా, క్రిమినల్ అప్పీలు పరిష్కరించబడినది.ఈ అప్పీలుకు సంబంధించిన ఇతర పిటిషన్లు ఏవైనా ఉంటే, అవి కూడా ముగించబడినవి.

న్యాయమూర్తి రాజా ఎలాంగో

21 జనవరి, 2016